సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
బుధవారం | 03 జులై 2024 పేజీలు 16

# సున్నిపెంటలో కొండచిలువ కలకలం

**శ్రీశైలం, మేజర్ న్యూస్:** శ్రీశైల మండల కేంద్రమైన సున్నిపెంటలోని శ్రీ కుమారస్వామి దేవాలయం సమీపంలో మంగళవారం సాయంత్రం కొండచిలువ కలకలం రేపింది. మేకలు మేత మేస్తుండగా ఓ మేకను చుట్టుకొని చంపేసింది. అది గమనించిన మేకలు మేపే వారు కేకలు వేయటంతో అక్కడే క్రికెట్ ఆడుతున్న యువకులు శేక్షావలి అనే యువకుడి సాయంతో కొండచిలువను పట్టుకొని అటవీ శాఖ అధికారులకు అప్పగించినట్లు, ఆ కొండచిలువ 13 అడుగుల పొడవు ఉందని వారు తెలిపారు.


కొండ చిలువ చుట్టుకొని మృతి చెందిన మేక

## నంద్యాల జిల్లా కలెక్టర్‌గా

# జి.రాజకుమారి


నంద్యాల కలెక్టర్‌గా జి. రాజకుమారి

- సాధారణ పరిపాలన విభాగానికి కలెక్టర్ శ్రీనివాసులు బదిలీ

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల కలెక్టర్‌గా రాజకుమారిని నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 11 జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. ప్రస్తుత కలెక్టర్ శ్రీనివాసులును సాధారణ పరిపాలన విభాగానికి బదిలీ చేసింది. శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం కొల్లివరస గ్రామానికి చెందిన గ్రూప్ -1 అధికారిగా 2007వ సంవత్సరంలో విజయనగరం సహకార రిజిస్ట్రర్‌గా రాజకుమారి నియమితులయ్యారు. ప్రస్తుతం ఆమె గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఐఎఎస్‌గా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం నంద్యాల జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. 2009వ సంవత్సరంలో ఆమె విజయనగరం ఆర్డీవోగా, 2013వ సంవత్సరంలో సింహాచలం దేవస్థానం భూసేకరణ స్పెషల్ డిప్యూటి కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. 2014లో విజయనగరం జడ్పీ సీఇఓగా పని చేశారు. 2017లో తూర్పు గోదావరి జిల్లా డ్వామా పిడిగా, 2019లో కాకినాడ ఆర్డీవోగా పని చేశారు. ఆ తర్వాత తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ అధికారిణిగా ఆమె పలుసార్లు గుర్తింపు పొందారు. ఆమె భర్త శ్రీహరి ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు.

## మెగా డీఎస్సీ పై

# ఫిర్యాదులు వస్తే సహించం

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష
- పది పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత కావాలి
- విద్యార్థుల డ్రాప్ అవుట్స్ పై శ్రద్ధ వహించండి
- విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్:** రానున్న మెగా డీఎస్సీ పరీక్షల నిర్వహణ నేపథ్యంలో అభ్యర్థుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా సంబంధిత అధికారులదే బాధ్యత అని

మిగతా 2లో



సమీక్షకు హాజరైన విద్యాశాఖాధికారులు

# గీతా నిత్యాశ్రయ గ్రంథం

- గీతా ప్రచార సంఘం అధ్యక్షుడు డి.వి.రమణ


భగీవద్గీత పారాయణం నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** మానవునికి సుఖ,దుఃఖాలు సహజమని, దుఃఖాలను భరించే శక్తి కావాలంటే భగవద్గీతను ఆశ్రయించాలని ధార్మిక ప్రవచకులు కల్లే వేణుగోపాల్‌శర్మ అన్నారు. శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి గీతా ప్రచార సంఘం అధ్యక్షుడు డివి. రమణ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని సంకల్‌భాల్‌లో వెలసిన శ్రీ గీతా ప్రచార ధామంలో అపర ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులందరితో కలిసి సామూహికంగా సంపూర్ణ భగవద్గీత పారాయణం చేశారు. ఈ సందర్భంగా ఆయన

మిగతా 2లో

## రాహుల్‌గాంధీని ఎంపి పదవి నుండి

# బర్తరఫ్ చేయాలి

- వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు గోరంట్ల రమణ


కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉన్న గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్‌గాంధీని వెంటనే ఎంపీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు గోరంట్ల రమణ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉన్న గాంధీ విగ్రహం వద్ద బజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గోరంట్ల రమణ మాట్లాడుతూ హిందువులు ఎప్పుడూ హింస హింస చేస్తుంటారని, అసత్యాన్నే

మిగతా 2లో

## సంక్షేమం,అభివృద్ధి

# తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

- రెండోవ రోజు పండుగలా పింఛన్ పంపిణీ కార్యక్రమం
- 30 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే మా అజెండా
- ఇచ్చిన మాట ప్రకారం జూపాడుబంగ్లాలో చాబోలు కాలనీ నిర్మిస్తాం
- ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి

2లో

# వైయస్సార్సీపి నాయకుని పై హత్యాయత్నం..

- 8 మంది పై కేసు నమోదు

2లో


దాడిలో గాయపడ్డ వైసీపీ నాయకుడు

సూర్య



## మెగా డీఎస్సీపై ఫిర్యాదులు వస్తే సహించం

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని కలెక్టరేట్‌లోని మినీకాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా విద్యాశాఖ అధికారులతో సమగ్ర శిక్షపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి 2,645 పోస్టుల నోటిఫై చేయడం జరిగిందని, విద్యాశాఖ అధికారులు ముందస్తు ప్రణాళికలతో ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. జిల్లాలో 10వతరతగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ఇప్పటి నుంచి ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాధికారులు ప్రణాళికలతో ముందుకు సాగాలన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. కేజీబీవీ, రెసిడెన్షియల్, మోడల్ స్కూల్స్‌లో ప్రవేశం కావాలని కోరుతూ మీ కోసం కార్యక్రమంలో అధిక సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని, ఏ విద్యార్థి కూడా అడ్మిషన్ దొరకలేదని బాధపడకూడదని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందాల్సిన ప్రతి కిట్‌ను వారంలోపు అందజేయాలని ఆదేశించారు. విద్యాహక్కు  చట్టం ద్వారా 25శాతం పేద విద్యార్థులకు ఇచ్చే సీట్లలో 979మంది ఇంకా చేరలేదని, వారు చేరనట్లేయితే ఆ సీట్లలో మిగిలిన వారిని చేర్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తగిన తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్, అసిస్టెంట్ డైరెక్టర్ పాల్‌శామ్యూల్, సమగ్ర శిక్ష ఇంజనీర్లు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీని ఎంపీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పలుకుతుంటారని తీవ్రమైన మతవిద్వేషాన్ని కలిగి ఉంటాని, హిందూ సనాతన ధర్మంపై ఏ మాత్రం అవగాహన లేని రాహుల్ గాంధీ గౌరవ రాజ్యసభలో అనడం అతని తెలివితక్కువతనానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్‌కు సరైన సమయంలో బుద్ధి చెప్పాలన్నారు. హిందూ సమాజానికి బహిరంగంగా రాహుల్‌గాంధీ క్షమాపణలు చెప్పాలన్నారు. లేని ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విభాగ్ బజరంగ్‌దళ్ కన్వీనర్ నీలినరసింహ, జిల్లా సహకార్యదర్శులు గోవిందరాజులు, ఈపూరి నాగరాజు, టోలీ సభ్యులు సాయిరామ్, రాము, నగర ఉపాధ్యక్షుడు శివపురం నాగరాజు, ప్రఖండ కార్యకర్తలు కరణం సుధాకర్, దాదిపోగు రాజు, సంజీవయ్య, ఓబులేసు, త్రిలోక్నాథ్, రక్షిత్, సుశాంత్, ఫణీంద్ర, మహేంద్రసింగ్, వెంకటేష్‌సింగ్, శివాసింగ్ పాల్గొన్నారు.

## గీతా నిత్యాశ్రయ గ్రంథం

(మొదటి పేజీ తరువాయి)

భగవద్గీత రెండవ అధ్యాయం సంఖ్య యోగం వివరించారు. ఈ కార్యక్రమంలో గీతా ప్రచార సంఘం కార్యదర్శులు సింహాద్రిరమేష్, ఎస్.రమేష్ప్రష్, ఇల్లూరి రమణ, మహాబలేష్, జగదీష్, జగన్నాథగుప్తా, విష్ణు సహస్రనామ పారాయణ సంఘం అధ్యక్షుడు పుల్లారెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి నాయకుని పై హత్యయత్నం..

**గడివేముల,మేజర్ న్యూస్:** కడివేముల మండలంలోని ఓండుట్ల గ్రామానికి చెందిన వైఎస్ ఆర్సిపి నాయకుడు గంజర్ల రవీంద్రారెడ్డిని అదే గ్రామానికి చెందిన గంజర్ల గణేష్ రెడ్డి, తలారి రామ గోవిందు మరియు ఆరు మంది వారి అనుచరులు మంగళవారం ఉదయం 8:45 నిమిషాల సమయంలో రవీంద్రా రెడ్డి కర్నూల్ నుండి ఉండుట్ల గ్రామానికి వెళ్తూ ఉండగా మోటారు సైకిల్ పైన తన అనుచరుల అయిన పుటికే వెంకటరమణ మరియు కలుగొట్ల సురేష్ లతో కలిసి గ్రామానికి వెళ్తూ ఉండగా దారిలో కాపు కాచి గంజర్ల రవీంద్రా రెడ్డి పై  8మంది వ్యక్తులు హత్యా ప్రయత్నం చేశారు. రవీంద్రా రెడ్డి కి శరీరమంతా రక్త గాయాలు మరియు కాలు విరగడం జరిగిందనీ.ఈ ఘటన లో రవీంద్రా రెడ్డి అనుచరుడైన పుటికే వెంకటరమణ కూడా రక్త గాయాలు కావడం చేత ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు 8 మంది పై హత్యా ప్రయత్నం మరియు అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగిందనీ గడిగంలో ఎస్ ఐబిటి వెంకటసుబ్బయ్య ఇంకా ముద్దాయిలు పరారీలో ఉన్నారన్నారు.

## ఉన్నత పాఠశాలలో నూతన వంట ఏజెన్సీ ప్రారంభం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండలం కేంద్రమైన గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం మధ్యహ్నబోజనం పథకంను అమలు చేసేందుకు గాను నూతన వంట ఏజెన్సీనీ టీడీపీ మండల కన్వీనర్ నజీరాసాహెబ్ మంగళవారం ప్రారంభించారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు వంట ఏజెన్సీని మార్చినట్లు తెలిపారు. నిర్వాహకుడు భారతం రహంతుల్లా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనంను మెను ప్రకారం అందజేస్తామని తెలిపారు. పాఠశాలలో దాదాపు 1500 మంది విద్యార్థులు ఉన్నారని తెలి పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ రహంతుల్లా, తిరుపతయ్యానాయుడు, అడ్వకేట్ చంద్రశేఖర్, టీడీపీ జిల్లా మైనార్టీ నాయకుడు బేతాలబడేసా, షేక్షావలి, వెంకటేశ్వర్లు, భారతం బడేసా, గానుగబాషా, టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు రమేష్నాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




నూతన వంట ఏజెన్సీని ప్రారంభిస్తున్న టీడీపీ మండల కన్వీనర్

## సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న గిత్త జయసూర్య, మాండ్ర శివానందరెడ్డి



గిత్త జయసూర్య, మాండ్ర శివానందరెడ్డిలను సన్మానిస్తున్న దివ్యాంగుల సంఘం నాయకులు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క రూపాయి అప్పు చేయకుండా ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేద వాని అభివృద్ధి, భరోసా కోసం రూ. 4 వేలతో పాటు పెంచిన రూ. 3 వేలు కలిపి మొత్తం రూ. 7 వేలు పింఛన్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. ఇది సాధ్యం కాదన్న మాజీ ముఖ్యమంత్రి దీనికి ఏమని సమాధానం చెప్తారో ఆయనకే తెలియాలని అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఎంపీడీఓ నూర్జహాన్, ఏపీఎం అంబమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమానికి గిత్త జయసూర్య, మాండ్ర శివానందరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవానికి తెలుగుదేశం ప్రభుత్వం అండగా నిలుస్తుం దని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి అంటే తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్‌లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెంచి పింఛన్ పంపిణీని పండుగలా జరుపుతున్నారని అన్నారు. పెంచిన పింఛన్‌ను తీసుకుంటున్న అవ్వతాతలు, అక్క చెల్లెమ్మల సంతోషం వెలకట్టలేనిది అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే ప్రజలకు మంచి కలిపించే నిర్ణయాలు తీసుకున్నామని అన్నారు. ప్రభుత్వం పై నెలకు రూ. 819 కోట్లు భారం పడుతున్నా ప్రతి ఒక్కరికి భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ పింఛన్ పెంపును అమలులోకి తీసుకొచ్చారని అన్నారు. ఎన్నికల సమయంలో వికృత రాజకీయాల చేస్తూ పింఛన్ విషయంలో అధికార పక్షం ఎంతో సంక్షోభం పెట్టిందని అన్నారు. ప్రజల కష్టాలు చూసిన చంద్రబాబు నాయుడు జులై మాసంలో పెంచిన పింఛన్ మొత్తం ప్రజల ఇంటి వద్దకే అందేలా చూశారని అన్నారు. ఒకే రోజు 99 శాతం పింఛన్‌లు పంపిణీ చేసి ఘనత సాధించారని అన్నారు. రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారని అన్నారు. రానున్న రోజుల్లో 30 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే ఎజెండాగా ముందుకు పోతున్నామని అన్నారు. జూపాడుబంగ్లా మండలం తెలుగుదేశం పార్టీకి మర్చిపోలేని మెజార్టీ ఇచ్చిందని అన్నారు. మా బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. ప్రజలకు ఇంకా మంచి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. మంచానికే పరిమితమైన దివ్యాంగులకు పింఛన్ మొత్తన్ని రూ. 15 వేలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే పింఛన్‌దారులకు పింఛన్‌ను పంపిణీ చేయడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం జూపాడుబంగ్లాలో చాబోలు కాలనీ నిర్మిస్తామని అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తదనంతరం ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డిలను దివ్యాంగుల సంఘం నాయకులు రామాంజనేయులు, మోహన్‌రావు, రామకృష్ణలు దుశ్శాలువా, పూలమాలలతో సన్మానించారు. అలాగే విఓఏల సంఘం, ఐసిడిఎస్ సిబ్బంది, ఎంపీడీఓ కార్యాలయం, వెలుగు కార్యాలయం, ఎన్‌ఆర్‌ఈజిఎస్ సిబ్బంది గిత్త జయసూర్య, మాండ్ర శివానందరెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బాలయ్య, బాలమద్దిలేటి, ఎంపీపీ సువర్ణమ్మ, ఎంపీటీసీ వెంకటమ్మ, టీడీపీ నాయకులు గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గిరీశ్వర్‌రెడ్డి, రవికుమార్ యాదవ్, సుధాకర్, జంగాల పెద్దన్న, శేఖర్ గౌడు, రవికాంత్, రమణారెడ్డి, శివరామిరెడ్డి, గోరెన్సా, శ్రీనివాసులు నాయుడు, బాబు, వెంకటరమణ, హుస్సేనయ్య, మాజీ సర్పంచు సోమన్న, ఏరియా కోఆర్డినేటర్ డేగలయ్య, ఈఓఆర్డి మధుమోహన్ చక్రవర్తి, ఆయా శాఖల అధికారులు, పింఛన్‌దారులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన తిరుమల పునీత్ ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరం



ఉచిత వైద్య శిబిరం రెండవ రోజు మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హరిత

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని జులై 1,2 వ తేదీలలో తిరుమల పునీత్  ఆసుపత్రి ఆధ్వర్యంలో చెవి ముక్కు గొంతు నిపుణులు డాక్టర్ అనిల్ కుమార్, చర్మవ్యాధి నిపుణురాలు డాక్టర్ హరితల నిర్వహణలో  డాక్టర్ అనిల్ కుమార్ తండ్రి దివంగత డాక్టర్ సత్యనారాయణ జ్ఞాపకార్థం రెండు రోజులపాటు జరిగిన ఉచిత వైద్య శిబిరం మంగళవారం విజయవంతంగా ముగిసింది.జులై1వ తేదీ రాష్ట్ర న్యాయ,మైనారిటీ శాఖల మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించిన ఈ శిబిరంలో 500 మంది రోగులను చూసి, అవసరమైన పరీక్షలు నిర్వహించి దాదాపు లక్ష రూపాయల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి తేదీలు కేటాయించి ఉచితంగా చేయడం జరుగుతుందని డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. నంద్యాల రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎంసి మోహన్ రెడ్డి,కార్యదర్శి బాలకృష్ణ శిబిర ఏర్పాట్లను పర్యవేక్షించారు.ప్రజలలో వైద్యుల పట్ల గౌరవం పెంపొందించే దిశలో ఉచిత వైద్య శిబిరాలు తోడ్పడతాయని  వైద్య శిబిరం నిర్వహించిన డాక్టర్ అనిల్ కుమార్ డాక్టర్ హరితలను ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, నంద్యాల అధ్యక్షురాలు డాక్టర్ వసుధ, కార్యదర్శి డాక్టర్ పనిల్, రాష్ట్ర  వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి తదితరులు అభినందించారు.

## బీజేపీలో చేరిన నాగిరెడ్డి కేశవరెడ్డి

**– నంద్యాలలో కేశవరెడ్డికి పార్టీ కండువా కప్పిన అభిరుచి మధు**

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** కేశవరెడ్డి విద్యా సంస్థల అధినేత నాగిరెడ్డి కేశవరెడ్డి భారతీయ జనతా పార్టీలో చేరారు. నంద్యాలలో కేశవరెడ్డి విద్యా సంస్థను స్థాపించిన కేశవరెడ్డి అనతికాలంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలు జిల్లాల్లో విద్యా సంస్థలను ఏర్పాటు చేసిన విషయం పాఠకులకు విధితమే. కొన్ని సంవత్సరాల క్రితం ఆయన ఆర్థిక పరమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. తాజాగా ఆయన విద్యా సంస్థల నిర్వహణ బాధ్యతలను చేపట్టి విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఆయన వియ్యంకుడు ఆదినారాయణరెడ్డి జమ్మలమడుగు నుంచి బీజేపీ తరుపున గెలుపొందారు. ప్రముఖ కేశవరెడ్డి విద్యా సంస్థల అధినేతగా ఎదిగిన నాగిరెడ్డి మొదట్లో కాంగ్రెస్ నేతలతో మంచి సంబంధాలను పెట్టుకున్నారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరారు. గత ప్రభుత్వ హయాంలో వైసీపీ నేతలతో మంచి సంబంధాలను పెట్టుకున్నారు. తాజాగా సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం పాఠకులకు విధితమే. ఈ క్రమంలో ఆయన సోమవారం నంద్యాలలో బీజేపీ పార్లమెంట్ కోఆర్డినేటర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. బీజేపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయనకు అభిరుచి మధు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అభిరుచి మధు మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలను గుర్తించి పార్టీలో చేరిన కేశవరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో ఆయన సేవలను వినియోగించుకుంటామన్నారు. కేశవరెడ్డి మాట్లాడుతూ మొదటి నుంచి బీజేపీ భావజాలం కలిగి ఉన్నానన్నారు. బీజేపీ, జనసేన సహకారంతో రాష్ట్రానికి చంద్రబాబు సేవలు ఎంతో అవసరమన్నారు. పార్టీ అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు క శెట్టి క్రిష్ణమూర్తి, సీనియర్ నాయకులు ఆడిటర్ గోపాలక్రిష్ణ, పట్టణ అధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు నిమ్మకాల సుధాకర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రామక్రిష్ణారెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు స్వాతి, పారిశ్రామిక వేత్త ప్రసాద్‌రెడ్డి, పట్టణ కార్యవర్గం లక్ష్మిరెడ్డి, ఉపాధ్యక్షులు రమేష్, ఈశ్వర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, హాసీనా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేశవరెడ్డి విద్యా సంస్థల అధినేత నాగిరెడ్డి కేశవరెడ్డి

# పింఛన్ పంపిణీ విషయంలో హెబ్బటంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

★ పోలీసులకు ఫిర్యాదు ఇరువర్గాలపై కేసు నమోదు

**హొళగుంద, మేజర్‌న్యూస్:** హొళగుంద మండలం హెబ్బటం గ్రామంలో ఫించన్ పంపిణి విషయంలో ఇరు వర్గాల మధ్య మంగళవారం ఘర్షణ జరిగింది.టీడీపీ ప్రభుత్వం సోమవారం ప్రతిష్టాత్మకంగా ఫించన్ పంపిణి కార్యక్రమాన్ని చేయడంతో గ్రామ సచివాలయంలో పంపిణి కార్యక్రమానికి గ్రామ నాయకులకు హజరైయ్యారు.పంపిణి చేసే సమయంలో నాయకుల మధ్య వివాదం మొదలైయింది.ఫించన్ పంపిణికి మీరు ఎందుకు వచ్చారు మీరు టీడీపీ కాదు వైసీపీ అని ఒక వర్గం వారు,టీడీపీలో ఉండేది మేము మీరు ఎక్కడ నుండి వచ్చారని మరో వర్గం వారు అంటు వాదనకు దిగారు.అలా నాయకులు వాగ్వివాదానికి దిగడంతో సమాచారం రావడంతో ఎస్ఐ పెద్దయ్యనాయుడు సమానికి హజరై ఇరువర్గాల వారికి సర్ధి చెప్పారు.దింతో వివాదం సద్దు మణిగింది.మంగళవారం గ్రామ బస్టాండ్‌లో ఇరు వర్గాల వారు మళ్లీ గొడవ పడవ పడి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు.గ్రామంలో పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి ఇరు వ ర్గాల వారిని అదుపు చేశారు.ఇరు వర్గాల నాయకులు జరిగిన సంఘటనపై పోలీలకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు ఎస్ఐ పెద్దయ్యనాయుడు గ్రామాన్ని సందర్శించి విచారించి ఇరు వర్గాపై కేసును నమోదు చేసుకుని గ్రామంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

# డయేరియా నివారణ చర్యలపై అవగాహన కల్పించండి

ఫ్యామిలీ కాన్సెప్ట్ ప్రోగ్రాం జిల్లా అధికారి డాక్టర్ జగదీష్ చంద్రారెడ్డి

**గడివేముల, మేజర్‌న్యూస్ :** ఆశా వర్కర్లు డయేరియా నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఫ్యామిలీ కాన్సెప్ట్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగదీష్ చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం నాడు ఆశా డే సందర్భంగా గడివేముల ప్రాథమిక వైద్య కేంద్రంలో ఆశా వర్కర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో డయేరియా వ్యాధి ప్రబలుతున్నందున ప్రజలకు అవగాహన కల్పించాలని, నీళ్లు వేసి చేసి చల్లార్చి తాగాలని, ఆహార పదార్థాలు వేడివేడివి మాత్రమే తీసుకోవాలన్నారు. అన్నం తినే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, వాంతులు, విరేచనాలు అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సంప్రదించాలని అన్నారు. రానున్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధుల అయిన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం ఇళ్ళలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ


మాట్లాడుతున్న వైద్యాధికారులు

ఉంచకుండా చూడాలని సూచించారు. ఎంఎల్‌హెచ్‌పీలు వాటర్ టెస్టింగ్ నిర్వహించాలని, పెద్ద వాళ్లకు బీసీజీ వ్యాక్సినేషన్ వేసేటట్లు చూడాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తలముడిపి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మద్దిలేటి, ఎంపీహెచ్ఓ మహేశ్వరరెడ్డి, పీహెచ్ఎన్ పాలేశ్వరమ్మ, ఎంపీహెచ్ఎస్ మనోహర్, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి

**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ఓటమి చెందడంతో మండల పరిధిలోని కొయిలకొండ గ్రామానికి చెందిన పాండురంగడు గత కొంత కాలంగా తీవ్ర మనోవేదనకు గురై ఆవేదన చెందుతుండేవాడు. ఆ మనోవేదనతో పాండురంగడు (41) మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కొయిలకొండకు తరలివచ్చి పాండురంగడు భౌతికాయానికి పుష్ప గుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఆమె ఓదార్చారు.క్రిష్ణగిరి ఎంపిపి డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ,మంచి కార్యకర్తను కోల్పోయామని ఆ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు.మృతునికి భార్యవెంకటలక్ష్మీ,ఇరువురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నాడని ఆయన తెలిపారు.

# వ్యక్తి దారుణ హత్య

**పాణ్యం , మేజర్ న్యూస్:** మండలం లోని మద్దూరు గ్రామం కు చెందిన దూదేకుల దస్తగిరి అనే వ్యక్తి దారుణ హత్యకు గురి అయినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. వ్యక్తిపై కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు తెలిపారు. వ్యక్తిగత కక్షలే ఈ హత్యకు కారణం అని అన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

– ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి


కిట్లను పంపిణీ చేస్తున్న గిత్త జయసూర్య, మాండ్ర శివానందరెడ్డి

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు గురువులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని అర్థం చేసుకుని చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో విద్యార్ధిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్, యూనిఫార్మ్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల చదువుల కోసం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని అన్నారు. పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మద్దిలేటి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రమేష్, ఎంపీడీఓ నూర్జహాన్, తహశీల్దార్ బాబు రాజేంద్ర ప్రసాద్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి గిరీశ్వర్‌రెడ్డి, టీడీపీ నాయకులు సుధాకర్, రవికుమార్, జంగాల పెద్దన్న పాల్గొన్నారు.




# నకిలీ విత్తనాలు అమ్మే డీలర్ల పై కేసులు



**హాలహర్వి, మేజర్ న్యూస్ :** మండలంలోని హాలహర్వి, గూళ్యం గ్రామాలలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్,కిసాన్ మాల్ లను తనిఖీలలో భాగంగా వ్యవసాయ అధికారి శివశంకర్ ఆధ్వర్యంలో డివిజన్ స్క్వాడ్ ,సహాయ వ్యవసాయ సంచాలకులు ఖాద్రి, వ్యవసాయ అధికారి అనిల్ లు రెండు షాపులను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లు, ఇన్ వాయిస్ మరియు ఫామ్–సి తనిఖీ చేయడం జరిగింది. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై కేసులు నమోదు చేసి మరియు వారి లైసెన్స్ క్యాన్సిల్ చేస్తామని వ్యవసాయ అధికారులు తెలిపారు.

# మద్యం సేవించి అధికారులపై రాయితో దాడి

**అవుకుమేజర్,న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం కింద ఎంపీడీవొ ఆఫీసు అవుకులో టెక్నికల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న జయశేఖర్ రెడ్డి అనే వ్యక్తి సుమారు 6 నెలల నుండి తన విధులకు గైర్హాజరై , ఎంపీడీవొ ఆఫీసులకు వచ్చి తనకు జీతం ఇవ్వలేదని మద్యం సేవించి రాయితో ఎంపీడీవొ గారితో మరియు ఇతర ఉద్యోగులతో గొడవకు దిగి వారి విధులకు ఆటంకం కలిగించి వారిని బెదిరించడం జరిగింది. దీనిపై ఎంపీడీవొ మల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జయశేఖర్ రెడ్డి అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము.

# పుల్లగుమ్మి లో గ్యాస్ సిలిండర్ లీకై పేలడంతో మట్టి మిద్దె ధ్వంసం

దాదాపు పది లక్షలు ఆస్తి నష్టం

కన్నీటి పర్యంతమైన బోయ నిమ్మకాయల సోమన్న

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామంలో మంగళవారం బోయ నిమ్మకాయల సోమన్న ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీకై పేలడంతో మట్టిమిద్దె పూర్తిగా ధ్వంసమయిందని స్థానికులు తెలిపారు. చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.





ఇంటిలో ఉన్న బంగారు, నగదు, ధాన్యం, రైతు సామాగ్రి పూర్తిగా కాలిపోవడంతో దాదాపు పది లక్షల రూపాయలు ఆస్తి నష్టం వాటిలిందని బాధితుడు సోమన్న కన్నీటి పర్యంతమయ్యాడు. స్థానికులు, చుట్టుపక్కల వారు మంటలను ఆర్పి వేయడానికి ప్రయత్నించగా మంటలు అదుపులోకి రాకపోవడంతో డోన్ ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలను ఆర్పి వేశారు.

# కిరాణం షాపు దగ్ధం

**గడివేముల, మేజర్‌న్యూస్ :** మండలంలోని బిలకలగూడూరు గ్రామంలో ఎస్సీ కాలనీలోని కమ్యూనిటీ హాల్ సమీపాన సోమవారం రాత్రి నాగశేషులుకు చెందిన కిరాణం షాపు కాలిపోయిందని బాధితులు నాగశేషులు తెలిపారు. దాదాపు 20 వేల రూపాయల మేర నష్టం జరిగిందని బాధితుడు తెలిపారు. అనుమానాస్పదంగా ఎవరైనా కాల్చారా లేక షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిందో అర్థ కావడంలేదు అని బాధితులు తెలిపారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకుడు ఖాలిద్ భాషా ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు.

# ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్‌ల పంపిణీ

- పేదలకు భరోసా కల్పించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం
- మాట ఇచ్చారు నిలబెట్టుకున్నారు
- ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధి భూమా అఖిలప్రియతోనే సాధ్యం
- టీడీపీ యువ నాయకులు పైడెల పవన్ రెడ్డి, చవ్వా శివారెడ్డిలు




కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ యువనాయకులు పైడెల పవన్ రెడ్డి, చవ్వా శివారెడ్డిలు

**దొర్నిపాడు, మేజర్‌న్యూస్ :** దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఎన్.టి.ఆర్ భరోసా ఫించన్‌ల పంపిణీ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పండుగ వాతావరణంగా జరుగుతుందని కొండాపురం టీడీపీ యువనాయకులు పైడెల పవన్ రెడ్డి, చవ్వా శివారెడ్డి, చవ్వా అమర్నాథ రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో ఎన్.టి.ఆర్ భరోసా ఫించన్‌ల కార్యక్రమాన్ని రెండవరోజు సచివాలయ సిబ్బందితో ఇంటింటికి వెళ్లి ఫించన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పైడెల పవన్ రెడ్డి చవ్వా శివారెడ్డి, అమర్నాథ రెడ్డి మాట్లాడుతూ నాడు మాట ఇచ్చి పేదల కోసం బడుగు బలహీనవర్గాలకు భరోసాగా ఏప్రిల్ నుండి పెంచిన రూ.3000 కలిపి జులై రూ.4000ఫించన్ కలుపుకొని రూ.7000ఫించన్ లబ్దిదారులకు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఎన్.టి.ఆర్ భరోసా ఫించన్‌ల కార్యక్రమం సంచలనం సృష్టించిందని చెప్పిన రీతిగా వృధ్యాప్య వితంతు, వికలాంగులకు పెంచిన మొత్తాన్ని అందించిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందని వారన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని వారన్నారు. అలాగే రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని ఆళ్లగడ్డ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఆళ్లగడ్డ ఎమ్మెల్యే శ్రీమతి భూమా అఖిలప్రియకే సాధ్యమని ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుందని వారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు ఎన్.టి.ఆర్ భరోసా ఫించన్ లబ్ధిదారులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కొండాపురం గ్రామ టీడీపీ యువనాయకులు పైడెల పవన్ రెడ్డి, చవ్వా శివారెడ్డి, చవ్వా అమర్నాథ రెడ్డి, చౌదు బ్రదర్స్, యువ అభిమానులు, ఫించన్ లబ్దిదారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య



పింఛన్లను పెంచి

# మాట నిలబెట్టుకున్న చంద్రబాబు : ఎమ్మెల్యే గిత్త

కొత్తపల్లి, మేజర్‌న్యూస్ : ఎన్నికల హామీలో భాగంగా పింఛన్‌దారులకు సామాజిక భద్రత ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇంటి వద్దకే ఇచ్చిన మాట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డిలు తెలిపారు. మంగళవారం పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి, యడ్రమటం గ్రామాల్లో పింఛన్లను పంపిణీ చేశారు. కొత్తపల్లిలోని గ్రామ సచివాలయం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలతో అభిషేకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా నిరుద్యోగ యువతకు మెగా డిఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని అన్నారు. మండలంలో ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంగా ఎత్తిపోతల పథకాలను మంజూరు చేయిస్తామని అన్నారు. దీని ద్వారా బీడు భూములను సస్యశ్యామలం చేస్తామని అన్నారు. కొత్తపల్లి మండలంలోని కొత్తమాడుగుల వద్ద గ్రామాలకు మంచి నీటి సరఫరా కోసం మధ్యలో నిలిచిపోయిన మంచి నీటి ట్యాంకు పనులను పూర్తి చేస్తామని అన్నారు. అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని అన్నారు. ఏ సమస్య ఉన్నా పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మురుగునీటి సమస్యలను సత్వరమే పరిష్కరించి మురుగు నీటి కాల్వలను ఏర్పాటు చేయిస్తామని అన్నారు. అనంతరం దుద్యాల గ్రామ పంచాయతీకి మంజూరైన ట్రాక్టర్‌ను ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారపు రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ లింగస్వామి గౌడు, సర్పంచు లక్ష్మీదేవి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, శివారెడ్డి, రామయ్య, నాగేశ్వర యాదవ్, వెంకట్‌రెడ్డి, సుధాకర్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కొత్తపల్లిలో పింఛన్లను పంపిణీ చేస్తున్న గిత్త జయసూర్య, మాండ్ర శివానందరెడ్డి



అతిసార వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ భావనారెడ్డి

# అతిసార వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండండి

### – అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేసిన వైద్యాధికారులు

బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ : అతిసార వ్యాధి పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైధ్యాధికారులు డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ భావనారెడ్డిలు తెలిపారు. మంగళవారం నారాయణాపురం, బండిఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రులలో అతిసార వ్యాధిపై సిబ్బందితో అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైధ్యాధికారులు మాట్లాడుతూ గ్రామాలలో పిల్లలు అతిసార వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాంతులు, విరేచనాలూ లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందాలని సూచించారు. గ్రామాలలో నీటి నమూనా పరీక్షలు చేయాలని డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది పటిష్టంగా చేపట్టాలని డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. అనంతరం అతిసార వ్యాధి నివారణపై వైద్య సిబ్బందితో ర్యాలీని నిర్వహించారు. బండిఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ భావనారెడ్డి ఆధ్వర్యంలో అతిసార వ్యాధి నివారణపై పోస్టరును విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సమస్యలన్నీ పరిష్కరిస్తాం : బీసీ ఇందిరమ్మ



డ్రైనేజిని పరిశీలిస్తున్న బీసీ ఇందిరమ్మ

బనగానపల్లె, మేజర్‌న్యూస్ః గ్రామాల్లో సమస్యలన్నీ పరిష్కరిస్తామని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ అన్నారు. మంగళవారంనాడు బనగానపల్లె మండల పరిధిలోని చెరువుపల్లె గ్రామంలో వారు పర్యటించారు. గ్రామంలోని సమస్యలను తెలుసుకున్నారు. త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది. డ్రైనేజి పాఠశాలలోని మరుగుదొడ్ల సమస్యలు చర్చించి వాటిని పరిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ చెరువుపల్లె గ్రామం తన సొంత గ్రామమని గ్రామంలోని ప్రజలు త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బంది పడుతుంటే వారికి త్రాగునీరు పంపిస్తే గ్రామంలోని వైసీపీ నాయకులు అడ్డుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా గ్రామ ప్రజలు గుర్తించి వైసీపీ నాయకుల అరాచకాలను అక్రమాలను గుర్తు తెచ్చుకొని రాబోయే రోజుల్లో వారికి బుద్ధి చెప్పాలన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చిన తను దగ్గరుండి పరిష్కరిస్తానని హామి ఇచ్చారు.

# బైరెడ్డిని కలిసిన కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి

బనగానపల్లె, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిని రాష్ట్ర టీడీపీ నాయకుడు కాటసాని చంద్రశేఖర్ రెడ్డి మంగళవారంనాడు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. గత సార్వత్రిక ఎన్నికల్లో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సూచన మేరకు తెలుగుదేశం పార్టీలో చేరింది. కాటసాని చంద్రశేఖర్ రెడ్డి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గెలుపుకు ఎంతగానో కృషి చేశారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మరియు కాటసాని చంద్రశేఖర్ రెడ్డిల మధ్య ఎంతో కాలంగా అవినాభావ సంభంధం ఉంది. పార్టీ ఘనవిజయం సాధించిన తరువాత బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.



బైరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన చంద్రశేఖర్ రెడ్డి

# ఎమ్మెల్యే పేరు చెప్పి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే తోలు వలుస్తా...

- మధ్య దళారుల వ్యవస్థను నమ్మకండి
- పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తాం
- ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు

పత్తికొండటౌన్, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలో ఎమ్మెల్యే పేరు చెప్పి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే తోలు వలుస్తానని పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు హెచ్చరించారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎమ్మెల్యేకు బంధువులమని, దగ్గర వాళ్లమని, పార్టీ కార్యకర్తలమని, నాయకులమని పార్టీ పేరుతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు డీలర్‌షిప్, పింఛన్లు, మధ్యాహ్న భోజన పథకం, ఫీల్డ్ అసిస్టెంట్స్, హౌసింగ్‌లు ఉద్యోగాలు ఇప్పిస్తామని గ్రామాల్లో ఎక్కడైనా డబ్బులు వసూలు చేస్తే నేరుగా సంప్రదించాలన్నారు. అలాంటివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. సమస్యల పరిష్కారం కోసం హెల్ప్‌లైన్ ఫిర్యాదు పుస్తకాన్ని ప్రారంభించారు. పార్టీ కార్యకర్తలు ప్రజలు పుస్తకంలో సమస్యలను తెలియజేస్తే వాటిని పరిష్కరించి వారికి నేరుగా ఫోన్ ద్వారా తెలియజేస్తామని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు పార్టీని ఎంతో క్రమశిక్షణతో నడిపిస్తున్నారని మన పార్టీకి ఏ ఒక్కరు చెడ్డ పేరు తీసుకురాకూడదన్నారు. ఎంతో నిబద్ధతతో పనిచేయాలన్నారు. అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన అనంతరం నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. రైతాంగాన్ని ఆదుకుంటామని, పిల్ల కాల్వల ద్వారా సాగునీరు అందిస్తామన్నారు. ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా తాగునీరు అందిస్తామన్నారు. ఎమ్మెల్యేగా గెలిచింది ప్రజలకు సేవ చేయడానికి, అభివృద్ధి చేయడానికేనన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, ప్రమోద్ కుమార్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి, తిమ్మయ్య చౌదరి, పురుషోత్తం చౌదరి, తిరుపాలు, కడవల సుధాకర్, జూటూరు ఈశ్వరప్ప, ఉచ్చీరప్ప, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# భావితరాలకు మనమందించే సంపద ప్రకృతి



కోడుమూరు,మేజర్న్యూస్: ప్రదానమంత్రి నరేంద్రమోడి డా,శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా అమ్మకోసం ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని యచ్చిన పిలుపుమేరకు మంగళవారం కూటమి నాయకులు మొక్కలు నాటారు. కోడుమూరు పట్టణంలో అయ్యప్పస్వామి దేవాలయ ప్రాంగణంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు అమ్మ కోసం ఒక మొక్కని నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగింది. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతలు, వాతావరణంలోని మార్పులు ఎదుర్కొవడానికి భవిష్యత్తు మానవాళికి మనమందించే సంపద ప్రకృతే అని అన్నారు. ఈ లక్ష్యంతోనే మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. చెట్లు లేకపోతే వాతావరణ సమతుల్యత దెబ్బతింటుంది మన దేశ సంస్కృతిలో భూమాతనే తల్లిగా భావిస్తాం ఆభావనలో మన తల్లికి వందనం తెలపడానికి ఒక మొక్కని ప్రతి ఒక్కరూ నాటి పెంచాలని కూటమి నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ వేల్పులగోపాల్,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీనాయుడు,మండల అధ్యక్షులు షణ్ముఖాచారి, యువమోర్చా ఉపాధ్యక్షులు రాజు, దేవేంద్ర,వెంకటరాముడు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఎల్లప్పనాయుడు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కెఇ రవీంద్ర గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆంధ్రయ్య తదితరులు పాల్గొన్నారు.

### వైసిపి నాయకుల, కార్యకర్తల జోలికి వస్తే

# సహించేది లేదు

### సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి చూపించాలి

హాలహర్వి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో వైసిపి నాయకులను, కార్యకర్తల జోలికివస్తే సహించేది లేదని ప్రజలు టీడీపీకి అవకాశం ఇచ్చారని సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి చూపించాలని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు.మంగళవారం హాలహర్వి మండలంలోని క్షేత్రగుడి చెక్ పోస్ట్ దగ్గర కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ పార్టీకి ప్రతిపక్షం కొత్త కాదని ఆరు నెలల సమయంలో టీడీపీ ప్రభుత్వం వారు ఇచ్చిన హామీ మేరకు పథకాలు అమలు చేస్తారో లేదో చూద్దామని అన్నారు.వైసీపీ కార్యకర్తలు కూడా సంయమనం పాటించాలని అన్నారు.గ్రామాల్లో ప్రశాంతవాతావరణం కల్పించాలని అధికారులు కూడా ప్రజా ప్రతినిధులకు ప్రోటో కాల్ ప్రకారం నిభంధన పాటించాలని అన్నారు. ఆలూరు సమస్యలపై అసెంబ్లీలో తన గళాన్ని. వినిపిస్తానని అన్నారు. జె.హొసిల్లి గ్రామంలో వాల్మికి విగ్రహానికి పూలమాల వేశారు.అనంతరం కార్యకర్తలు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామీజీ ఎమ్మెల్యే విరుపాక్షిని సన్మానించారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ మారయ్య,రామిరెడ్డి,వైస్ ఎంపిపి నాగేష్,మాజీ సొసైటీ చైర్మన్ హార్దగేరి శ్రీనివాసులు,రాముడు, హనుమంత రెడ్డి,బాపురం నాగరాజు,శివ గౌడ్ ,దిబ్బలింగలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి



ఎమ్మెల్యే విరుపాక్షిని సన్మానిస్తున్న స్వామీజీ

సూర్య



# గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించండి


గ్రామ సభలో మాట్లాడుతున్న బిజేపీ నాయకుడు చిదానంద

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని బిజేపీ నేషనల్ కౌన్సిల్ చిదానంద పంచాయితీ అధికారులను కోరారు.మంగళవారం గ్రామ సర్పంచ్ చలువాది రంగమ్మ అధ్యక్షతన గ్రామ సభ కార్యాక్రమం జరిగింది.గ్రామ పంచాయితీ కార్యాదర్శి బి.రాజశేఖర్ గ్రామంలో సమస్యలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా చిదానంద మాట్లాడుతూ మంచినీటి ప్రజలకు మంచినీటి సమస్య ఏర్పడిందన్నారు.కేంద్ర ప్రభుత్వం సుజాల స్రవంతి పథకాన్ని ప్రవేశ పెట్టిందని దాన్ని గ్రామంలో అమూలు చేసి ప్రజలకు శుద్ధ నీటిని అందించాలన్నారు.వార్డు సభ్యుడు చిన్న మల్లయ్య మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధుల ద్వారా గ్రామంలో వార్డుల వారిగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఎంఎల్‌హెచ్‌ఒ మౌనిక మాట్లాడుతు డయేరియాపై ప్రజలు ఆప్రమత్తంగా ఉండాలన్నారు.స్వచ్ఛామైన తాగునీటిని సేవించాలి, పరిసరాలను పరిశుభ్రతంగా ఉంచుకోవాలని చెప్పారు. ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని అన్నారు.ఉపాధి పీల్డ్ ఆసిస్టేంట్ మంజునాథ్ మాట్లాడుతు ఎన్‌ఆర్‌జిఎస్‌లో రైతులకు హార్టికల్చర్ ద్వార మోక్కలను అందించడం జరగుతుందని రైతులు వినియోగించుకోవాలన్నారు.కార్యాదర్శి రాజశేఖర్ మాట్లాడుతు ప్రజలు తమ ఇండ్ల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.శ్యానిటేషన్ పనులను మావంతగా మేము చేస్తామని ప్రజల వంతుగా పరిశుభ్రతను పాటించి రోగాలకు దూరంగా ఉండాలని చెప్పారు.ఆరోగ్య పరంగా వైద్యాధికారులు సమావేశం నిర్వహిస్తున్నప్పుడు పంచాయితీ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.గ్రామ కార్యాదర్శి చెప్పిన మేరకు సచివాలయాల ఉద్యోగులు నడుచుకోవాలని లేదంటే మెమోలు ఇవ్వాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో సర్పంచ్ తనయుడు పంపాపతి,ఎంపిటిసి మల్లయ్య,సచివలయాల ఉద్యోగులు,పంచాయితీ సిబ్బంది,ప్రజలు పాల్గోన్నారు.

# ఓంకారేశ్వరుని సన్నిధిలో ఎమ్మెల్యే దంపతుల పూజలు

## – కాకనూరు శారదా పీఠంలో ప్రత్యేక పూజలు


ఓంకారేశ్వరునికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే దంపతులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, బుడ్డా శైలజమ్మ ఓంకారేశ్వర క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఈవో నాగప్రసాద్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు చక్రపాణిశర్మ, మల్లిఖార్జునలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఓంకారేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ఎమ్మెల్యే దంపతులకు కుంకుమార్చనలు అందించి ఆశీర్వదించారు. అంతకంటే ముందు కాకనూరు గ్రామంలోని శారదా పీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకనూరు గ్రామానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలికారు. శారదా జ్ఞానపీఠం పీఠాధిపతి శివయోగేంద్ర సరస్వతి స్వామి ఎమ్మెల్యే దంపతులను పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. వీరితో పాటు మండల టీడీపీ అధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి, చిన్నలింగారెడ్డి, కాకనూరు నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ ప్రవర్తన దేశానికి ప్రమాదకరం

## – బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ వినీషారెడ్డి



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ వినీషారెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాహుల్‌గాంధీ ప్రవర్తన దేశానికి ప్రమాదకరమని భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ వినీషారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర, జిల్లా అధికార ప్రతినిధి పీటీ సాయిప్రదీప్ అన్నారు. మంగళవారం నగరంలోని నరసింహారెడ్డి నగర్‌లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ఇతరులను ప్రసన్నం చేసుకునేందుకు కాంగ్రెస్ నాయకుడు హిందువులను దూషిస్తున్నారన్నారు. హిందువులను హింసాత్మకంగా అభివర్ణిస్తూ రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు చేయడం సబబు కాదన్నారు. ప్రధాని నరేంద్రమోదీని దేశ ప్రజలు ఎన్నుకున్నారనే సత్యాన్ని రాహుల్‌గాంధీ అర్థం చేసుకోవాలన్నారు. పదేళ్ల తర్వాత పార్లమెంటులో ప్రతిపక్ష నేతగా ఎన్నికైన తర్వాత రాహుల్ అత్యుత్సాహంతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మురళినాయుడు, లోకేశ్వరయ్య పాల్గొన్నారు.

# డెంగ్యూ డయేరియా వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా మలేరియా అధికారి నూకరాజు




**కోడుమూరు, మేజర్‌న్యూస్:** డయేరియా మరియు డెంగ్యూ వ్యతిరేక మహెూత్సవ కార్యక్రమాల ను మంగళవారం జిల్లా మలేరియా అదికారి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి నూకరాజు మాట్లాడుతూ డెంగ్యూ జ్వరంకు నివారణ ఒక్కటే ఉత్తమ రక్షణ అని సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చని అన్నారు. జ్వరము తలనొప్పి, కీళ్లు మరియు కండరాల నొప్పి, కంటి వెనక భాగంలో నొప్పి మరియు అలసట ఉంటే వెంటనే ప్రజలు సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదిస్తే తగు చికిత్స ఉచితంగానే చేయడం జరుగుతుందన్నారు. డెంగ్యూ జ్వరం సాధారణంగా పగటిపూట ఏడిస్ దోమ కాటు ద్వారా సంభవిస్తుందని, డెంగ్యూ జ్వరం నివారణకు దోమలు కుట్టకుండా మరియు పుట్టకుండా చూసుకో వలెనని , దోమతెరలు వాడవలెను ఇంటిలో ఇంటి చుట్టుపక్కల నీటి నిల్వలు లేకుండా చూసుకోలేని, నీటి తొట్టెలను వారానికి ఒకసారి శు భ్రపరిచి ఎండలో ఆరబెట్టి నా తర్వాత నీళ్ళు నిల్వ చేసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించవలనని తెలిపారు. ఈ నెల ఒకటో తేదీ నుండి ఆగస్టు 30 తేదీ వరకు జరుగుతున్న స్టాఫ్ డయేరియా క్యాంపెయిన్ ను కో లోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోడుమూరు వైద్యాధికారి డాక్టర్ మదన్ శేఖర్ గారితో కలిసి కోడుమూరు లో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మదన్ శేఖర్ వైద్యాధికారి నరసప్ప ఎం పి హెచ్ ఈ ఓ ఉమాబాయి, కమాల్ సాహెబ్ హెల్త్ సూపర్వైజర్స్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఆరోగ్య మరియు ఆశ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# విస్తృతంగా సోడియం హైపోక్లోరైట్ పిచికారీ


సోడియం హైపోక్లోరైట్ పిచికారీ చేస్తున్న దృశ్యం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగరంలో విస్తృతంగా సోడియం హైపోక్లోరైట్ పిచికారీ చేస్తున్నామని కమిషనర్ భార్గవతేజ తెలిపారు. మంగళవారం నుంచి 1వ శానిటేషన్ డివిజన్ నుంచి పిచికారీ ప్రారంభించామని తెలిపారు. రెండువారాల్లోపు నగరంలోని 16డివిజన్లలో పిచికారీ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ప్రతిరోజూ 5వేల లీటర్లకుపైగా సోడియం హైపోక్లోరైట్ రసాయనం అవసరం అవుతుందని, వాటిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అందిస్తున్నారని కమిషనర్ తెలిపారు. పిచికారీకి ఆరు ట్రాక్టర్లు వినియోగిస్తున్నట్లు తెలిపారు. రెండు ట్రాక్టర్లను కేసీ కెనాల్‌లో, మిగతా ట్రాక్టర్లను డివిజన్లలో వినియోగిస్తున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యేను కలిసిన టీడీపీ నేత పగిడిరాయి ఈశ్వర్‌రెడ్డి


ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ పూలబొకే అందజేస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్‌ను టీడీపీ నేత పగిడిరాయి ఈశ్వర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు పగిడిరాయి ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారురు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటికి నెరర్చడంలో సీఎం చంద్రబాబునాయుడు ముందున్నారన్నారు. ఇప్పటికే పలు ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో చక్రధర్‌రెడ్డి, డీలర్ సుంకన్న పాల్గొన్నారు.

# పీహెచ్ఎన్ శాంతమ్మకు ఘనసన్మానం


శాంతమ్మను సన్మానిస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పగిడిరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పబ్లిక్ హెల్త్‌నర్సుగా పనిచేస్తున్ను శాంతమ్మ పదవి విరమణ పొందారు. ఈ మేరకు మంగళవారం డాక్టర్ హరిత, వైద్యసిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి డాక్టర్ హరిత మాట్లాడుతూ పదవీ విరమణ చేసిన శాంతమ్మ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎన్నో వైద్యసేవలు అందించి ప్రజల మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ బండయ్య, యూడీసీ పరమేస్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# వివాహానికి హాజరైన వైసీపీ నాయకులు



**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కోడుమూరు మండలం లద్దగిరి గ్రామంలో వైసీపీ నాయకులు బందెనవాజ్ కుమారుడి వివాహం మంగళవారం జరిగింది. ఈ వివాహానికి కోడుమూరు నియోజక వర్గ వైసీపీ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సతీష్ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రఘునాథ్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి, మల్లారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పరమేష్, బాలు, కైలాష్,, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిఫ్‌కోర్టులో పనిచేయని లిఫ్ట్



**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** నగరంలోని మున్సిఫ్ కోర్టులో గత కొన్ని రోజులుగా లిఫ్ట్ పనిచేయడం లేదు. మున్సిఫ్ కోర్టు రెండు ఫోర్లలో ఉంది. కోర్టుకు వచ్చే న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గత 5నెలలుగా లిఫ్ట్ చేయకపోయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. అధి కారులు ఇప్పటికైనా స్పందించి లిఫ్ట్ పనిచేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# 4న కర్నూలు జిల్లా బాలికల ఫుట్‌బాల్ సెలెక్షన్స్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో ఈ నెల 4వతేదీన కర్నూలు జిల్లా బాలికల సెలెక్షన్స్ నిర్వహిస్తున్నట్లు ఫుట్‌బాల్ సంఘం జిల్లా సెక్రటరీ వై.శ్రీనివాసులు తెలిపారు. సెలెక్షన్స్‌లో పాల్గొనే బాలికలు 2008, 2009, 2010 సంవత్సరాల్లో జన్మించి ఉండాలన్నారు. క్రీడాకారులు ఆధార్‌కార్డు, జనన ధృవీకరణ పత్రం, ఐదు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో హాజరుకావాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు 6, 7, 8వతేదీల్లో జరుగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9866211480, 9030900569 నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

# అంతర్జాతీయం

జూన్ 24 - జూన్ 30

- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని (ఐఎస్ఎస్) అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) 2030 నాటికి విచ్ఛిన్నం చేయడానికి ప్రణాళిక రూపొందించింది. అంతరిక్ష కేంద్రాన్ని తిరిగి భూమికి తీసుకు వచ్చేందుకు ఒక భారీ వ్యోమనౌక(డీఆర్బిట్ వెహికిల్)ను తయారుచేసే బాధ్యతను ఎలాన్ మస్క్కు చెందిన స్పేస్ఎక్స్కు అప్పగించింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉపయోగించిన పరికరాలు చాలా వరకు కాలం చెల్లిపోవటం, ఇందులో నుంచి గ్యాస్, కూలెంట్ వంటివి లీక్ అవుతుండటం దీనికి కారణం. ఐఎస్ఎస్ను 1998 నవంబరు 20న భూమి నుంచి ప్రయోగించారు. ఇప్పటివరకు 19 దేశాలకు చెందిన 244 మంది వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు.
- ఫ్రాన్స్ ఎన్నికల్లో వామపక్ష లేదా రైటిస్ట్ పార్టీలు అధికారంలోకి వస్తే దేశంలో అంతర్యుద్ధం మొదలయ్యే ప్రమాదం ఉందని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మాక్రాన్ హెచ్చరించారు.
- ఐదేళ్లకుపైగా లండన్ జైల్లో గడిపిన వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజె విడుదలై తన స్వదేశం ఆస్ట్రేలియా చేరుకున్నారు.
- చంద్రుని అవలి భాగం ఉపరితలాన్ని పరిశోధించేందుకు గత నెలలో చైనా ప్రయోగించిన 'చాంగే-6' లూనార్ ప్రోబ్ అక్కడి మట్టి నమూనాలను తీసుకుని విజయవంతంగా భూమికి తిరిగొచ్చింది.
- అంతరిక్ష కేంద్రం నుంచి జూన్ 26వ తేదీన తిరిగి రావాల్సిన సునీత విలియమ్స్ ప్రయాణం సాంకేతిక సమస్యల కారణంగా వాయిదా పడింది. అంతరిక్ష కేంద్రానికి అత్యంత సమీపంలో రష్యాకు చెందిన ఓ పనికిరాని ఉపగ్రహానికి చెందిన వంద శకలాలు పడి ఉండడంతో ఆమె యాత్రకు ఆటంకాలు కలుగుతున్నాయి. సునీత విలియమ్స్కు ఇది మూడో అంతరిక్ష యాత్ర. ఆమె 1998లో నాసాకు ఎంపికయ్యారు. 2006లో తొలిసారి అంతరిక్ష యాత్ర చేశారు. 2012లో మరోసారి అంతరిక్షంలోకి వెళ్లి వచ్చారు. ఇప్పటివరకు ఆమె 50 గంటల 40 నిముషాల స్పేస్ వాక్ చేశారు. 322 రోజుల పాటు అంతరిక్షం లోనే గడిపారు.

# రాష్ట్రీయం

జూన్ 24 - జూన్ 30

- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన చైర్మన్గా తెలుగు వ్యక్తి చల్లా శ్రీనివాసులు శెట్టి నియమితులవుతున్నారు.
- సింగరేణి సీఎండీ బలరాంనాయక్కు ప్రతిష్ఠాత్మక గ్రీన్ మ్యాన్ ఆఫ్ తెలంగాణ అవార్డు లభించింది. ఆయన సింగరేణి సంస్థను పర్యావరణ హిత సంస్థగా మార్చడమేగాకుండా తానే స్వయంగా 18వేలకు పైగా మొక్కలు నాటారు.
- దేశంలోనే అతిపెద్ద పశువైద్యశాలగా గుర్తింపు పొందిన మా సరస్వతి పశువైద్యశాల హైదరాబాద్లో ఫెసిలిటీ సెంటర్ను సత్యం శివం సుందరం గోశాలలో ప్రారంభించనుంది.
- కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ) చైర్మన్గా అతుల్జైన్ను నియమిస్తూ కేంద్ర జలశక్తిశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.
- ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలి మన్ కీ బాత్లో నరేంద్ర మోదీ మరో మారు అరకు కాఫీని ప్రశంసించారు.
- పోలవరం ప్రాజెక్టులో కీలక సాంకేతిక సవాళ్లను పరిష్కరించే లక్ష్యంతో విదేశీ నిపుణుల బృందం ప్రాజెక్టు పరిశీలనకు వచ్చింది.

# జాతీయం

జూన్ 24 - జూన్ 30

- కేంద్రం తీసుకువచ్చిన క్రిమినల్ చట్టాలు జూలై ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. బ్రిటిష్ కాలం నాటి చట్టాల స్థానంలో కేంద్రం కొత్తగా చట్టాలను తీసుకువచ్చిన విషయం తెలిసిందే. కేంద్రం నిర్ణయంతో ఇండియన్ పీనల్ కోడ్ (IPC), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (CrPC), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో భారతీయ న్యాయ సంహిత (BNS), భారతీయ నాగరిక్ సురక్ష (BNSS), భారతీయ సాక్ష్య అధినియమ్ (BSA) అమలులోకి రాబోతున్నాయి.
- వైద్య విద్యా సంస్థల్లో ప్రవేశం కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్ష (నీట్) విధానాన్ని ఎత్తేయాలని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ, రాహుల్ గాంధీతోపాటు ఎనిమిది రాష్ట్రాల సీఎంలకు ఆయన లేఖలు రాశారు. అలాగే నీట్ నుంచి తమిళనాడును మినహాయించాలని పునరుద్ఘాటించారు
- బీహార్కు ప్రత్యేక హోదా ఇవ్వాలని సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ) డిమాండ్ చేసింది.
- పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీపై ఆ రాష్ట్ర గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ పరువునష్టం కేసు నమోదు చేశారు



- లోక్సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ ఎంపికయ్యారు.
- భారత్లో మైనారిటీలపై ద్వేషం పెరుగుతోందని మత స్వేచ్ఛపై అమెరికా విదేశాంగ శాఖ ఒక నివేదికను విడుదల చేసింది.
- భూ కుంభకోణం కేసులో అరెస్టయిన జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సొరెన్ రాంచీలోని బిర్సా ముండా జైలు నుంచి విడుదలయ్యారు.
- ఈ యేటి పెన్ పింటర్ ప్రైజ్ అవార్డును అరుంధతీ రాయ్ గెలుచుకున్నారు. నోబెల్ గ్రహీత, రచయిత హరాల్డ్ పింటర్ జ్ఞాపకార్థం పెన్ పింటర్ అవార్డును బహూకరిస్తారు.
- 18వ లోక్సభ స్పీకర్గా అధికార ఎన్డీయే కూటమి బలపర్చిన అభ్యర్థి, బీజేపీ ఎంపీ ఓం బిర్లా ఎన్నికయ్యారు. విపక్ష ఇండియా కూటమి అభ్యర్థి కే సురేశ్పై ఆయన గెలుపొందారు.
- కేరళ పేరును 'కేరళం'గా మార్చాలని ప్రతిపాదిస్తూ ఆ రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది.
- 18వ లోక్సభ తొలి సమావేశాలు మొదలయ్యాయి. 24, 25 తేదీల్లో ఇటీవల లోక్సభ ఎన్నికల్లో కొత్తగా ఎంపీలుగా ఎన్నికైన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. 27న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రపతి ప్రసంగ ధన్యవాద తీర్మానంపై చర్చ జూన్ 28న ప్రారంభం అవుతుందని, ప్రధాని మోదీ జూలై 2 లేదా 3న చర్చకు సమాధానం ఇచ్చే అవకాశం ఉంది.
- రాష్ట్రపతి ముర్ము రాష్ట్రపతి భవన్లో ప్రొటెం స్పీకర్గా నియమితులైన భర్తృహరి మహతాబ్ చేత ప్రమాణం చేయించారు.
- ఇండియన్ ఆర్మీ చీఫ్గా జనరల్ ఉపేంద్ర ద్వివేది బాధ్యతలు స్వీకరించారు
- వెస్టిండీస్లోని బ్రిడ్జిటౌన్లో దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్లో భారత్ ఘన విజయం సాధించింది. చివరి ఓవర్ వరకూ అత్యంత హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరులో భారత్ 7 పరుగుల తేడాతో సఫారీలను మట్టికరిపించింది. కోహ్లీకి 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్', మొత్తం టోర్నీలో 15 వికెట్లు సాధించిన బుమ్రాకు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డులు లభించాయి.






# వీక్లీ రౌండప్

# విద్య, ఉద్యోగ సమాచారం

**జులై 18 నుంచి తెలంగాణ డీఎస్సీ పరీక్షలు**

తెలంగాణ డీఎస్సీ పరీక్ష షెడ్యూల్ వెల్లడించారు. దీని ప్రకారం జులై 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు డీఎస్సీ పరీక్షలు ఆన్లైన్ విధానంలో నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు సంబంధించి త్వరలోనే హాల్ టికెట్లు కూడా వెలువడనున్నాయి.

**ఏపీ ఎంసెట్ ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ షెడ్యూల్**

ఆంధ్రప్రదేశ్లో ఇంజినీరింగ్ ప్రవేశాలకు సంబంధించి ఏపీ ఈఏపీసెట్ 2024 అడ్మిషన్ల ప్రక్రియ జులై 1 నుండి ప్రారంభమవుతుంది. ఆన్ లైన్ విధానంలో రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు ప్రక్రియ జులై 1వ తేదీ నుంచి ప్రారంభం అవుతుంది, జులై 7వ తేదీ లోపు పూర్తి చేయవలసి ఉంటుంది. విద్యార్థులు వివరాలను అధికారిక వెబ్సైట్ https://cets.apsche.ap.gov.in/ లోచూడొచ్చు.

**AP EAPCET కౌన్సెలింగ్ షెడ్యూల్ :**

❍ జులై 1 నుంచి జులై 7, 2024 - ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు
❍ జులై 4 నుండి 10 వరకు సర్టిఫికేట్ల వెరిఫికేషన్
❍ జులై 8 నుండి 12 వరకు - వెబ్ ఆప్షన్ల ఎంపిక
❍ జులై 13, 2024 - ఆప్షన్ల మార్పునకు అవకాశం
❍ జులై 16 వ తేదీన సీట్ల కేటాయింపు
❍ జులై 17 నుంచి 22 - సెల్ఫ్ జాయినింగ్, కాలేజీల్లో రిపోర్టింగ్
❍ జులై 19వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం.

ఏపీ ఈఏపీసెట్-2024 పరీక్షలు 142 పరీక్ష కేంద్రాల్లో మే 16 నుంచి 23 వరకు జరిగాయి. ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 3,62,851 మంది దరఖాస్తు చేసుకోగా అందులో 3,39,139 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఈఏపీ సెట్లో ఇంటర్ మార్కులకు 25 శాతం వెయిటేజీ కల్పించి వీటి ఆధారంగా ర్యాంకులు ప్రకటించారు.



**యూజీసీ నెట్ కొత్త పరీక్షల షెడ్యూల్**

యూజీసీ నెట్ 2024 పరీక్షకు సంబంధించిన నూతన తేదీలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించింది. ఈ షెడ్యూల్ ప్రకారం యూజీసీ నెట్ 2024 పరీక్షలు ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ 4 వరకు జరుగుతాయి. దానితో పాటు రద్దయిన, వాయిదా పడిన ఇతర పరీక్షలకు సంబంధించిన వివరాలను కూడా వెల్లడించింది. తాజా షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 21వ తేదీ నుంచి సెప్టెంబర్ 4వ తేదీ మధ్య యూజీసీ నెట్ పరీక్ష నిర్వహిస్తారు. సీఎస్ఐఆర్-యూజీసీ నెట్ - 2024 పరీక్షను జులై 25 నుంచి 27 వరకు, ఎన్సెట్ పరీక్షను జులై 10వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపింది. పెన్ను, పేపర్కు బదులుగా ఈ సారి కంప్యూటర్ ఆధారిత పరీక్షను నిర్వహిస్తారు. ఆల్ ఇండియా ఆయుష్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ పరీక్ష 2024ను షెడ్యూల్ ప్రకారం జులై 6వ తేదీన నిర్వహిస్తారు.

**డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఫలితాలు విడుదల...**

ఆంధ్రప్రదేశ్లో ఎడ్యుకేషనల్ సర్వీసుల్లో 38 డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి మే 25న నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. మెయిన్ పరీక్ష తేదీని త్వరలో వెల్లడిస్తామని ఏపీపీఎస్సీ తెలిపింది. అభ్యర్థులు పూర్తి వివరాలను https://portal-psc.ap.gov.in వెబ్ సైట్లో తెలుసుకోవచ్చు.

**తెలంగాణ ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు ప్రవేశాల గడువు పొడిగింపు**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2024-25 విద్యా సంవత్సరానికి అన్ని రకాల కాలేజీల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు జులై 31వ తేదీ వరకు అవకాశం కల్పిస్తూ గడువు తేదీని పొడిగించారు.

**ఆంధ్రప్రదేశ్ పదో తరగతి మార్కుల మెమోలు విడుదల..**

ఆంధ్రప్రదేశ్ పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలలో మొత్తం 62.21 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 1,07,883 మంది పరీక్షలు రాయగా వీరిలో 67,115 మంది ఉత్తీర్ణులైనారు. ఈ పరీక్షలకు సంబంధించిన మార్కుల షార్ట్ మెమోలను వెబ్సైట్లో అందుబాటులో ఉంచారు.

**హెచ్సీఎల్లో 56 పోస్టుల భర్తీ**

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ (హెచ్సీఎల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
మొత్తం ఖాళీలు: 56
పోస్టులు: జూనియర్ మేనేజర్ (మైనింగ్, ఎలక్ట్రికల్, కంపెనీ సెక్రటరీ, ఫైనాన్స్, హెచ్ఆర్ విభాగాలు)
ఆన్లైన్ దరఖాస్తు చివరితేదీ: జులై 22,2024
వెబ్సైట్: www.hindustancopper.com

**సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షల ఫలితాలు**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్ష ఫలితాలు 2024 విడుదలయ్యాయి. అభ్యర్థులు ఫలితాలను యూపీఎస్సీ అధికారిక వెబ్సైట్ https://upsc.gov.in లో చెక్ చేసుకోవచ్చు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 79,043 మంది దరఖాస్తు చేస్తే 42,560 (53.84 శాతం) మంది పరీక్షకు హాజరయ్యారు. దేశవ్యాప్తంగా 13.4 లక్షల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. షెడ్యూల్ ప్రకారం యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్ పరీక్షలు సెప్టెంబర్ 20 నుంచి జరగాలి.

**435 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీ**

తెలంగాణలో 435 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టుల భర్తీకి జులై 2వ తేదీ నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమై జులై 11వ తేదీతో ముగుస్తుంది. అభ్యర్థులు పూర్తి వివరాలకు https://mhsrb.telangana.gov.in/MHSRB/home.htm వెబ్సైట్ చూడొచ్చు.

# సౌత్ జోన్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో వెల్దుర్తి విద్యార్థి ప్రతిభ

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** సౌత్ జోన్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లో ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా, వెల్దుర్తి పట్టణానికి చెందిన ఎరుకలి మహేష్ తమిళనాడు రాష్ట్రంలోని స్టేట్ చెన్నై నెహ్రూ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోఈ నెల 27 నుండి 30 వ తేదివరుకు జరిగిన సౌత్ జోన్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ లో కేటగిరి.80-86 కేజీ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించినట్లు ఏబి బాక్సింగ్ అకాడమీ కోచ్ ఫయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా వై మహేష్ తండ్రి ఎరుకలి మద్దిలేటి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలలో నా కుమారుడు ఇంకా మరెన్నో మెడల్స్ కోరుతున్నానన్నారు. అదేవిధంగా వెల్దుర్తి పట్టణంలోని పద్మ విద్య వికాస్ స్కూల్‌కు ఒలంపిక్ డే రన్‌లో స్కూల్‌కు అన్ని క్రీడా విభాగాలలో ప్రతిభ చూపించి నందుకు క్రీడాకారులకు, పద్మ విద్య వికాస్ స్కూల్ కు ఉత్తమ స్కూల్ గా అభినందనలు క్రీడా పథకం సర్టిఫికెట్ ప్రధానం చేసినందుకు ఒలంపిక్ అసోసియేషన్‌కు కరస్పాండంట్ బడే సాహెబ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ క్రీడలలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం రాబోయే రోజుల్లో వాళ్ళ భవిష్యత్ ప్రణాళిక ఏర్పాటు చేసుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు.


సౌత్ జోన్ బాక్సింగ్ లో సిల్వర్ మెడల్స్ సాధించిన ఎరుకలి మహేష్

# జిల్లా చదరంగం జట్ల ఎంపికైన నంద్యాల జిల్లా చదరంగం జట్టు



జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులతో జిల్లా చెస్ సంఘం నిర్వాహకులు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లాచెస్‌సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన19 సంవత్సరాల లోపు బాల బాలికల నంద్యాల జిల్లా చదరంగం జట్ల ఎంపిక పోటీలలో బాలుర విభాగంలో మొదటి స్థానం ఉత్తరాది హర్షవర్ధనాచారి,రెండవ స్థానం గజ్జల శాలెం మణి కుమార్,మూడవ స్థానం మామిళ్ళ యుగంధర్,నాలుగవ స్థానం తలారి కౌశిక్ బాలికలలో మొదటి స్థానం మామిళ్ల రాజేశ్వరి, రెండవ స్థానం కాండ్లావత్ రిష్విత బాయి,మూడవ స్థానం చిత్రాల వెంకట దీక్షశ్రీ ,నాలుగో స్థానం బోరెడ్డి శాలిని సాధించి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,ప్రధాన కార్యదర్శి జి.రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ జూలై 18,19వ తేదీలలో నంద్యాలలో జరగనున్న రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో ఈ ఎంపికైన జట్లు నంద్యాల జిల్లా తరఫున పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను జిల్లా చెస్ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణారెడ్డి అభినందించారు.

# రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చడమే ముఖ్యమంత్రి ఆశయం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నేరవేర్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని ఎంఎల్ఎ భూమాఅఖిలప్రియ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని నాగులకట్ట,గుంతపాలెం కాలనీలో, వృద్ధులు, వికాలంగులకు పింఛన్లు పంపిణి చేశారు.ముందుగా రూ.7 వేలు పింఛను అందజేసారు.అనంతరం ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన లబ్దిదారులకు ఎన్టీఆర్ పెన్షన్ కానుకను అమలు చేసి రూ.3వేల నుంచి రూ.4వేలు పంపిణీ చేసిన ఘనత టిడిపి ప్రభుత్వానికిదక్కిందని గుర్తు చేసారు.ముఖ్యమంత్రి డిఎస్‌సి,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,పింఛన్ల పెంపు తదితర కార్యక్రమాలు అమలు చేసిన ఘనత టిడిపి ప్రభుత్వానికి దక్కిందన్నారు.రాష్ట్రంలో రాక్షస పాలన ముగిసి ప్రజాపాలన వచ్చిందన్నారు.అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన టిడిపి కార్యకర్త మహమ్మద్‌ను పరామర్శించింది.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు అన్సర్ బాషా,టిడిపి నాయకులు సల్లా నాగరాజు,గుత్తి నరసింహులు,కొలిమి హుసేన్‌వలి,షరీఫ్,మహబూబ్‌భాష, హనీఫ్, సున్ని,నాగూర్,మగ్బుల్,చాంద్‌బాష,ఇంతియాజ్,జెట్టి నాగరాజు, సుబ్బారావు,బీబీ,ఇర్షాద్,ఆవులప్రతాప్,మురళీకృష్ణ,గఫార్,అజీం,మదార్‌సా,రామతీర్థం,తహశీల్దార్ రమణమ్మ, ఎంపీడీఓ సూర్యనారాయణ రెడ్డి,ఏఓ రంగనేతాజి,ఏఈలు కొండారెడ్డి,షాజహాన్,ఎంఈఓ అనురాధ,న్యాంతుల్లా,మండల వైద్యాధికారి అంజలి,సూపర్వైజర్ సుశీలమ్మ,ఈఓ ప్రకాశం,5వ సచివాలయ సిబ్బంది,పాల్గొన్నారు.


పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎంఎల్ఏ

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం..

**లబ్ధిదారుల్లో ఆనందం..పంచాయతీలకు ట్రాక్టర్ల పంపిణీ**

**మాండ్ర శివానందరెడ్డి ఎమ్మెల్యే జయసూర్య**

**పాములపాడు ,మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయంలో ప్రజలకు టీడీపీ కూటమి ఇచ్చిన హామీ మేరకు పింఛన్‌ను రూ.4వేలకు పెంచి ఇంటివద్దకే పంపిణీ చేశామని నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే జయసూర్య లు అన్నారు . స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశం మందిరంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీలకు వచ్చిన ట్రాక్టర్లను పంపిణీ చేశారు అనంతరం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్‌లను పెంచుతున్నట్లు ప్రకటించడంతోపాటు జూలై 1వ తేదీన ఇళ్ల వచ్చి అందజేశారని అన్నారు. గత టీడీపీ పాలనలో చంద్రబాబు పింఛన్‌ను రూ.2వేలకు పెంచగా 2019లో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి రూ.3వేలకు పెంచుతున్నట్లు హామీ ఇచ్చి ఐదేళ్లపాటు పెంచకుండా వృద్ధులను మోసం చేశారన్నారు. సోమవారం నియోజవర్గంలోని అన్ని గ్రామాలలో ఉదయం 6 గంటల నుంచే ఇళ్లవద్దకు వెళ్లి సిబ్బంది పింఛన్‌లు అందజేశారని మండ్ర శివానందరెడ్డి తెలిపారు. . ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో విధ్వంసం, దాడులతో ప్రజలు భయంతో జీవించారని, కూటమి ప్రభుత్వం రాగానే అధికారులకు కూడా ఒకటో తేదీనే జీతాలు పడ్డాయని ఎన్నికల సమయంలో వైసీపీ పార్టీ నాయకులు ప్రజలకు ఎన్ని ప్రలోభాలు పెట్టిన చంద్రబాబుఒక్కడే రాష్ట్ర అభివృద్ధి దిశగా తీసుకువెళ్లే నాయకుడని ప్రజలు నమ్మారని ఎమ్మెల్యేజయసూర్యఅన్నారు. ప్రజా ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలు, నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన అందిస్తామని అన్నారు. తెలుగుదేశం హయాంలోనే సాగునీటి ప్రాజెక్టులన్ని తక్కువ సమయంలోనే పూర్తి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని మాండ్ర అన్నారు పోలవరం పూర్తయితే రాయలసీమ సస్యశ్యామలమైతుందని పోలవరం రాయలసీమకు ముడిపడి ఉందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నియోజకవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చినప్పుడు పూర్తిగా వివరించారని గుర్తు చేశారు. తెలుగుదేశం కార్యకర్తలు ధైర్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో వెళ్లి అధికారులతో పనిచేయించుకోవచ్చని ఎమ్మెల్యే అన్నారు కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో సరస్వతి, ఎంఈఓ బాలాజీనాయక్, ఏపిఎం అనురాధ, ఏవో పనిశ్వర్ రెడ్డి, వైద్య అధికారిని నాగలక్ష్మి, ఏపీవో విమలమ్మ, నాయకులు ఆళ్లగడ్డ హరిసర్వోత్తమ రావు, హరినాథ్ రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, రాయపాటి గోవిందు, తిమ్మారెడ్డి ,బండ్ల మూరి వెంకటేశ్వరరావు, సర్పంచులు మేకల భాగ్యమ్మ, మంగమ్మ బాయి, మౌలాలి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నూతనంగా వచ్చిన ట్రాక్టర్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాండ్ర

# జిల్లాస్థాయి చెస్ పోటీలలో ఎల్ కె ఆర్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాస్థాయి చెస్ పోటీలలో ఎల్‌కెఆర్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారు.పట్టణంలోని స్థానిక శ్రీస్వామివివేకానంద ఆడిటోరి యంలో 29వ తేది నిర్వహించిన జిల్లాస్థాయి చెస్ పోటీలలో ఎల్ కె ఆర్ పాఠశాల విద్యార్థులు వివిధ విభాగాలలో తమ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను మరియు అందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్ బి.కోటినాగేశ్వరరావు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## ఆసుపత్రికి వెళ్ళి పింఛన్ అందజేత

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్ద బోధనం సచివాలయంకు చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్ విజయలక్ష్మి నంద్యాల ఆసుపత్రిలో ఉన్న వితంతువుకు పింఛన్ అందించారు. పింఛన్ లబ్ధిదారురాలు సౌజన్య గత రెండు రోజుల నుండి నంద్యాల ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఉంది. దీంతో విషయం తెలుసుకున్న వెల్ఫేర్ అసిస్టెంట్ నంద్యాల ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందించారు.ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు, అధికారులు ఆమెను అభినందించారు.


పింఛన్ అందజేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్

# ఈ నెల 4న మండల సమావేశం

**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** క్రిష్ణగిరి మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 4న నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రాబర్ట్ విల్సన్ తెలిపారు.ఈ సమావేశంలో ఎంపిటీసీ సభ్యులు,సర్పంచులు, మండలంలోని అన్ని ప్రభుత్వ విభాగాల అదికారులు పాల్గొన్నాల్సిందిగా ఆయన కోరారు.

# గోనెగండ్లలో 99శాతం పింఛన్ పంపిణీ పూర్తి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్ల తో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో రెండు రోజులలో 99 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేసినట్లు ఎంపీడీవో కార్యాలయం అధికారులు తెలిపారు. మండల వ్యాప్తంగా 9202 మంది పింఛన్ లబ్దిదారులు ఉన్నారని అందులో 70 మంది మృతి చెందగా, మరో 21 మంది గ్రామాలలో లేక వలసలు పోవడం వల్ల వారికి పింఛన్ పింపిణీ చేయలేదన్నారు. జూలై నెల పింఛన్ల పంపిణీ కోసం రూ.6.27 కోట్లను ప్రభుత్వం మండలానికి విడుదల చేసిందని తెలిపారు.

# గోనెగండ్లలో బీసీ బాలుర హాస్టల్‌ను ఏర్పాటు చేయాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలో బీసీ హాస్టల్ను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసుల నాయుడు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల నుంచి పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు సరైన బస్సు సౌకర్యాలు లేక పోవడం వల్ల పాఠశాలకు సకాలంలో రాలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం గోనెగండ్లలో బీసీ బాలుర హాస్టల్ను ఏర్పాటు చేస్తే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని ఆయన కోరారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మకు వెండి ప్రతిమ బహూకరణ..



**వెల్దుర్తి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణం సమీపంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి వెల్దుర్తి పట్టణానికి చెందిన మానవపాటి సుబ్బారెడ్డి కుమారుడు మానవపాటి సుమన్ కుమార్ రెడ్డి అమ్మవారికి వెండి ఆభరణముతో చేయించిన ప్రతిమ కేజీ, 466 గ్రాముల వెండి ప్రతిమను చేయించి తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కును తీర్చుకున్నాడు, అదేవిధంగా అమ్మవారి వెండి ప్రతిమను గ్రామ పెద్దలు బొమ్మన నరేంద్రనాథ్ రెడ్డి, బొమ్మన దశరథ రామిరెడ్డిలకు శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలోవారికి అందించడం జరిగిందని మానవ-పాటి సుబ్బారెడ్డి కుమారులు తెలిపారు.

# నగర సంఘం జిల్లా నూతన కమిటి ఏర్పాటు


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా నగర సంఘం నూతన కమిటి బుధవారం స్థానిక జంబులా పరమేశ్వరీ దేవాలయంలో నిర్వహించనున్నట్లు ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి ఉప్పరి సురేష్ కుమార్ తెలిపారు. నంద్యాల నియోజకవర్గ కమిటి అధ్యక్షులు బోయిని బాలాజీ ఆధ్వర్యంలో పట్టణంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నంద్యాల నూతన జిల్లాగా ఏర్పాటు అయిన నేపథ్యంలో జిల్లా కమిటిని ఏర్పాటు చేస్తున్నా మని వివరించారు. నేడు నిర్వహించే కార్యక్రమానికి నగరులు హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టివై శివయ్య, టీచర్ సుబ్బరాయుడు, ఎల్ఐసి వెంకటేశ్వర్లు, చిన్నయ్య, వెంకటరాముడు, రామకృష్ణ, రామ పుల్లయ్య, నవీన్, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి వెన్నుపోటు పొడిచింది తిక్కారెడ్డి వర్గీయులే

- తెలుగుదేశమంటూ వైకాపాకు అమ్ముడు పోయారు
- బయటకు తెలుగుదేశం లోపల వైకాపా
- అధిష్టానం అంతా గమనిస్తూనే ఉంది
- రాఘవేంద్రరెడ్డి వర్గీయులు, తిక్కారెడ్డి వర్గీయులపై ఫైర్



సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం నాయకులు

**కోసిగి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశంపార్టీలో ఉంటూ తెలుగుదేశంపార్టీ అభ్యర్థి అయిన రాఘవేంద్రరెడ్డిని ఓడించి పార్టీకి వెన్నుపోటు పొడిచింది తిక్కారెడ్డి వర్గీయులేనని తెలుగుదేశం నాయకులు తోవి రామకృష్ణ, నర్సరెడ్డి, నాడన్‌గేరి తాయన్న అన్నారు. మంగళవారం కోసిగిలో ఎల్ఎల్‌సి కార్యాలయం ఆవరణంలో వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తిక్కారెడ్డి వర్గీయులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ తరపున రాఘవేంద్రరెడ్డి, తిక్కారెడ్డి పోటీ పడితే బిసి అయిన రాఘవేంద్రరెడ్డికి సీటు కేటాయించారన్నారు. ఎమ్మెల్యే సీటుపై తిక్కారెడ్డి ఎన్నో కుతంత్రాలు, కుట్రలు, రాజయకీయాలు చేసినా.. చివరికి చంద్రబాబునాయుడు బిసి అయిన రాఘవేంద్రరెడ్డికి సీటు కేటాయించినప్పటి నుండి పెండల్ భరద్వాజ్‌శెట్టి, నాడుగేని నర్సమ్మతోపాటు, తిక్కారెడ్డి వర్గీయులు అసంతృప్తిగా ఉన్నారన్నారు. ఎన్నికల సమయంలో ప్రచారాలు, ఆర్భాటాలు చేయకుండా ఇంట్లోనే కూర్చుని వైకాపా పార్టీకి మద్దత్తు తెలిపారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బయటకు తెలుగుదేశం అంటూ.. లోపల వైకాపా పార్టీకి ఓటువేయాలని ప్రచారం చేసి తెలుగుదేశంపార్టీ ఓటమికి కారకులైనవారు ఫించన్లు ఎలా పంపిణీచేస్తారని ఆరోపించారు. ఇలాంటి వెన్నుపోటుదారులును అదిష్టానం దృష్టికి తీసుకెళతామన్నారు. అలాగే ఓటమికి కారుకులెవరో కూడా మాకు తెలుసునని చంద్రబాబు చిత్రపటాన్ని కూడా ఎవరూ ధ్వంసం చేయలేదని వారు తెలిపారు. కులాల మద్య చిచ్చు పెట్టేందుకు తిక్కారెడ్డి వర్గీయులు, వైకాపా పార్టీ నాయకులు కుట్రలు పన్నుతున్నారని అని ఆరోపించారు. తిక్కారెడ్డి వర్గీయులు ఇలాగే రాజకీయాలు చేస్తే సహించేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రామిరెడ్డి, ముత్తురెడ్డి జ్ఞానేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్త కాలర్ ఎగిరేలా చేస్తా

**శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి – నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా**


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జరిగిన సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ పార్టి గెలుపుకు కృషి చేసిన ప్రతి కార్యకర్త కాలర్ ఎగురేసుకునేలా చేస్తానని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఓట్ ఫర్ ట్యాంక్స్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని లింగాపురం, సంతజూటూరు గ్రామాలలో రక్షబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నెరవేరుస్తానని ఎమ్మెల్యేగా తన బాధ్యత పెరిగిందన్నారు. గ్రామాలలో టీడీపీ కార్యకర్తలు కష్టపడి పనిచేశారని ముఖ్యంగా లింగాపురం గ్రామంలో కష్టపడి పనిచేశారని ఆయన చెప్పుకొచ్చారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా లింగాపురం గ్రామ అభివృద్ధికి పాటుపడతానని గ్రామంలోని సమస్యలు నెరవేరుస్తూ సి.సి.రోడ్లు పూర్తి చేస్తామన్నారు. దోబీఘాట్, హిందూ స్మశాన వాటికలో దారి వంటి ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అనంతరం మహిళల నుండి సమస్యల వినతిపత్రాలను అందుకున్నారు. అంతకముందు గ్రామానికి చేరుకున్న బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి గ్రామ నాయకులు బాబు, హేమసుందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, షఫీ, పరశురాంరెడ్డి తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సంతజూటూరు గ్రామంలో రక్షబండలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి, కంచర్ల సురేష్‌రెడ్డి, జి.సి.పాలెం చిన్నలింగారెడ్డి, బన్నూరు రామలింగారెడ్డి, జాకీర్‌ఖాన్, మనోహర్ చౌదరి, బాలసుబ్బారెడ్డి, వెంగళరెడ్డిపేట శ్రీను, లింగాపురం టీడీపీనాయకులు శివ, సద్దాం, నాగిరెడ్డి, ముజిప్, పొదుపు మహిళలు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న లింగాపురం గ్రామ ప్రజలు

## టీమిండియా మరెన్నో విజయాలు సాధించాలి


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** భారత క్రికెట్ జట్టు మరెన్నో విజయాలు సాధించాలని జిల్లా న్యాయవాదులు ఆకాంక్షించారు. టీ20వరల్డ్‌కప్‌లో విజయం సాధించిన భారత జట్టు రోహిత్‌శర్మ ఆధ్వర్యంలో ఇండియాకు రానున్న సందర్భంగా వారికి అభినందనలు తెలుపుతూ మంగళవారం జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో న్యాయవాదులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. భారత క్రికెట్ జట్టు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జయహో భారత్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిలర్ రవిగువేరా, కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు క్రిష్ణమూర్తి, కార్యదర్శి రవికాంత్ ప్రసాద్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు సీవీ శ్రీనివాసులు, క్రీడల కార్యదర్శి బంగి సుధీర్ పాల్గొన్నారు.

### పొదుపులక్ష్మి ఐక్య సంఘం సుస్థిరాభివృద్ధికి

# చిరునామా జిల్లా కలెక్టర్ రంజిత్‌భాష

- డ్వాక్రా పొదుపు సంఘాల ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుదే
- పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి
- మహిళా విద్యావంతురాలు అయితే ఆ ఇంటితోపాటు సమాజం అభివృద్ధి చెందుతుంది
- పొదుపు మహిళా సంఘం అధ్యక్షురాలు విజయ భారతమ్మ
- 2030 నాటికి పేదరికం లేని మండలంగా తయారు చేస్తామని ప్రతిజ్ఞ తీసుకోవడం సంతోషం
- ఓర్వకల్లు పేరును దేశవ్యాప్తంగా వినిపించేలా చేసింది పొదుపు లక్ష్మి మహిళలే
- నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్
- అంగరంగ వైభవంగా పొదుపు లక్ష్మి ఐక్య సంఘం రజతోత్సవం



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఓర్వకల్లు మండల పొదుపు లక్ష్మి ఐక్య సంఘం సుస్థిరాభివృద్ధికి చిరునామా అని జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషఅన్నారు.మహిళల అభివృద్ధి కోసం డ్వాక్రాం సంఘాలను ఏర్పాటు చేసిన ఘనత చంద్ర బాబునాయుడు దేనిని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి అన్నారు. ఓర్వకల్లు బాల భారతి పాఠశాల ఆవరణంలో పొదుపు లక్ష్మి ఐక్య సంఘం గౌరవ అధ్యక్షురాలు విజయభారతం ఆధ్వర్యంలో మంగళ వారం ఓర్వకల్ మండల పొదుపు లక్ష్మి ఐక్య సంఘం రజతోత్సవ మహాసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ,హాజరయ్యారు. ముందుగా అతిథులకు సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. పాఠశాల ప్రాంగణంలోని వెంకటే



శ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి పొదుపు లక్ష్మి సంఘం ప్రార్థనాగీతంతో కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంట్లో పురుషుడు చదువుకుంటే ఆ కుటుంబం పైకి వస్తుంది అదే ఒక మహిళ విద్యావంతురాలు అయితే ఆ ఇల్లే కాదు సమాజంలో అందరూ పైకి వస్తారనే విషయాన్ని ఓర్వకల్లు పొదుపు లక్ష్మి ఐక్య సంఘం మహిళలు చేసి చూపించారని అన్నారు. 1995లో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న సమయంలో స్వయం సహాయక సంఘాల గురించి ఒక ముఖ్యమైన ప్రశ్న ఉండేదని దానికి జవాబును మేము ఓర్వకల్ మండలం గా గుర్తుపెట్టుకునే వాళ్ళమని తెలియజేశారు దాదాపు 30 సంవత్సరాల పాటు కేవలం ఒక మండలానికి జిల్లాకు రాష్ట్రానికి దేశానికో కాకుండా దేశ దేశాలకు కూడా ఆదర్శం గా నిలిచిన మహిళా మణులందరికీ ధన్యవాదాలు అన్నారు పేదరిక నిర్మూలన చాలా కష్టమైన పని అనుకున్న వాళ్లందరికీ ఇతరుల మీద ఆధారపడకుండా పేదరికం నుంచి బయటకు తీసుకు రావడం అన్నది అత్యంత కష్టమైన పని అయినప్పటికీ సొంత కాళ్ళ మీద జీవించి పేదరికం నుండి బయటకు రావచ్చు అనే విషయాన్ని ప్రపంచాని s చాటి చెప్పిన మహిళలు ఇక్కడ ఉన్నారని తెలియ చెప్పారన్నారు.

2009లో వరదలు వచ్చినప్పుడు 10 లక్షల రూపాయలు ప్రభుత్వానికి అందించడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఐక్య సంఘం ద్వారా సొంతంగా పిల్లల చదువుల కోసం పాఠశాల నిర్మించుకోవడం అభినందించే విషయమని అన్నారు. 2030 నాటికి పేదరికం లేని మండలం గా తయారు చేస్తామని ప్రతిజ్ఞ తీసుకోవడం కచ్చితంగా మీరు అనుకున్న లక్ష్యం చేరుతారని ప్రభుత్వం తరపున ఎటువంటి

సాయం కాలన్న తన దృష్టికి తీసుకొని వస్తే ఖచ్చితంగా వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లా డుతూ 1995లో డ్వాక్రా సంఘాల్లో మొదలుపెట్టి నా వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అది కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఓర్వకల్లు మండలం ఉండడం ఎంతో గర్వించదగ్గ విషయమని రోజుకు ఒక్క రూపాయి పొదుపు చేస్తూ నెలకు ముప్పై రూపాయలు పొదుపు చేసే రోజు నుండి నెలకు వెయ్యి రూపాయలు పొదుపు చేసే స్థాయికి ఎదిగామని పొదుపు సంఘాల మహిళలు ప్రతి ఇంటికి వెళ్ళినప్పుడు చెప్పుతూ ఉంటే చాలా సంతోషంగా ఉందని అన్నారు. పిల్లలను బాగా చదివించుకోవడమే కాక ఆర్థికంగా అభివృద్ధి చెందారని అదే విధంగా అంతర్జాతీయ స్థాయికి వెళ్లడం అంటే ఎంతో గర్వించదగ్గ విషయమని దీని వెనక పొదుపు లక్ష్మయ్య సంఘం అధ్యక్షురాలు విజయభారతమ్మ కృషి ఎంతో ఉందన్నారు పొదుపులో చేరడానికి మహిళలు ఒక్కరు కూడా ముందుకు రాని సమయంలో మహిళలను చైతన్యపరిచి గ్రూపులుగా ఏర్పాటు చేయడం సంతోషించేదగ్గ విషయమని అన్నారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాలకు వెళ్లి సిఆర్పిలుగా పనిచేసి ఒక్కొక్కరు లక్ష రూపాయల వరకు సంపాదించుకున్న రోజులు కూడా ఉన్నాయన్నారు.



చంద్రబాబు నాయుడు మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొని వస్తున్నారని ఎన్నికల్లో మహిళల కోసం సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించి హామీ ఇవ్వడం జరిగిందని వాటన్నింటినీ రానున్న రోజుల్లో అమలు చేయడం జరుగుతుందని అన్నారు. పొదుపు ఉద్యమం ద్వారా అంచలంచెలుగా ఎదగారని ఇదేవిధంగా ముందుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందించడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటామని అన్నారు. అనంతరం పొదుపు లక్ష్మి సంఘం సభ్యులు ఎమ్మెల్యేను గజమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వెలుగు పిడి సలీం భాష తాసిల్దార్ నటరాజ్ ఎంపీడీవో డి మల్లేశ్వరి,కోర్సు డైరెక్టర్ ఎర్రమల్ల మండల అధ్యక్షుడు గోవిందరెడ్డి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి టిడిపి నాయకులు మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా, విశ్వేశ్వర్ రెడ్డి పాలకొల్లు సుధాకర్ రెడ్డి లక్ష్మీకాంతరెడ్డి అల్లా బాబు వాణిజ్య విభాగం అధ్యక్షుడు నాగిరెడ్డి రజాక్ భాష విజయుడు సర్కార్ కాజా మియా హుస్సేషనాపురం సర్పంచ్ చంద్ర గోవర్ధనమ్మ ఉప సర్పంచ్ సమీనా అన్వర్ భాష కేవీ మధు తెలుగు యువత అధ్యక్షుడు రాము శివుడు రాజన్న పరమేశ్వర్ రెడ్డి పుల్లారెడ్డి పెద్ద గిడ్డయ్య సుధాకరయ్య ఏపీఎం వెంకట్రామిరెడ్డి, పొదుపు లక్ష్మి ఐక్య సంఘం సభ్యులు వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

